# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : సరెండర్‌లీవు పెట్టుకున్న సందర్భంలో 15 రోజులు మంజూరు చేయాలంటే కనీసం 30 రోజులు నిల్వ వుంటేనే చేస్తామని ట్రెజరీ అధికారులు అభ్యంతరం పెడుతున్నారు. రూల్ 5(1) ప్రకారం తప్పనిసరిగా రెట్టింపు నిల్వ ఉండాలని అంటున్నారు. సరియైనదేనా?

**– జి.వి.రమణ, చిత్తూరు**

**జవాబు : సరియైనది కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు, సరెండర్ లీవు ఆం.ప్ర. సెలవు నిబంధనలు 1933 మరియు అందుకనుగుణంగా జారీ చేయబడిన ఉత్తర్వుల ప్రకారం చేయడం జరుగుతుంది. సదరు నిబంధనలలో మీరు పేర్కొన్న రూల్‌కు, సరెండర్ లీవుకు ఎలాంటి సంబంధం లేదు. ఆం.ప్ర. సెలవు నిబంధనలలో ఆ విధంగా మంజూరు చేయమని ఎక్కడా లేదు.**

**ప్రశ్న** : నేను స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో 11.05.2012న 12 సం॥లు స్కేలు పొందాను. 03.07.2019న హెచ్.ఎం. పదోన్నతి నిరాకరించినాను. 2018 నుండి రావలసిన 18 సం॥ల ఇంక్రిమెంటు మంజూరు చేస్తారా? లేదా? తదుపరి హెచ్.ఎం. పదోన్నతి తీసుకుంటే 18 సం॥ల ఇంక్రిమెంట్ రికవరీ చేస్తారా?

**– హెచ్.సత్యనారాయణ రాజు, దువ్వ**

**జవాబు : మెమో నం.216... ఆర్థిక; తేది.23.03.2007 ప్రకారం పదోన్నతి నిరాకరించిన తదుపరి వచ్చే ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళను మంజూరు చేయరు. అంతకుముందు వచ్చిన స్కేళ్ళను రికవరీ చేయరు. కావున మీకు హెచ్.ఎం. పదోన్నతికి ముందే 18 సం॥ల ఇంక్రిమెంట్‌కు అర్హత పొందినందున మీకు సదరు ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి. భవిష్యత్తులో హెచ్.ఎం. పదోన్నతి పొందినా రికవరీ చేయరు.**

**ప్రశ్న** : ఇటీవల జరిగిన అప్‌గ్రేడేషన్‌లో లాంగ్వేజ్ పండిట్‌గా పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడు 23100 మూల వేతనంతో పదోన్నతి పొందారు. వారికి స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో ఏ విధంగా వేతన స్థిరీకరణ చేస్తారా? తదుపరి ఇంక్రిమెంట్ ఎప్పుడు? ఎఫ్ఆర్ 22బి వర్తిస్తుందా?

**– పి.వి.వర్మ, నెల్లూరు**

**జవాబు : ఆ ఉపాధ్యాయునికి స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో 28940 –78910 స్కేలులో కనీసం వేతనం అయిన 28940లో ఎఫ్ఆర్ 22ఎ(i) ప్రకారం స్థిరీకరణ చేస్తారు. తదుపరి ఇంక్రిమెంట్ సంవత్సరం తర్వాత మాత్రమే ఇస్తారు. ఎఫ్ఆర్ 22(బి) వర్తించదు.**

**ప్రశ్న** : సెకండరీగ్రేడ్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు 2018 డిఎస్‌సిలో ఎస్.ఏ.గా సెలక్ట్ అయినారు. వారి వేతనానికి రక్షణ ఉంటుందా? పాత ఎస్.ఆర్. కొనసాగించవచ్చా?

**– యలమంచిలి**

**జవాబు : జిఓ ఎంఎస్ నం.105; తేది.02.06.2011 ప్రకారం జిల్లా విద్యాశాఖాధికారి అనుమతితో రిలీవ్ అయితే వేతన రక్షణ ఉంటుంది.**

**ప్రశ్న** : 2006 డిఎస్‌సిలో నా ర్యాంక్ 138, నా కొలీగ్ ర్యాంక్ 811 ఇద్దరం ఒకేసారి జాయిన్ అయ్యాయము. హెచ్.ఎం. ప్రమోషన్‌కి ఎవరు సీనియర్ అవుతారు?

**– ఎస్ భాషా, కావలి**

**జవాబు : మీరు ఇరువురు ఒకే సబ్జెక్ట్ అయితే మెరిట్–కం–రోస్టర్ ప్రకారం సీనియార్టీ జాబితా తయారు చేస్తారు. ఆ సీనియార్టీ జాబితా ప్రకారమే సీనియార్టీ నిర్ణయించ బడుతుంది.**

**ప్రశ్న** : నేను ఎస్‌జిటిగా పనిచేస్తున్నాను. నేను స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్‌గా పదోన్నతి పొందాలంటే ఏ అర్హతలు సంపాదించాలో తెలుపగలరు?

**– టి.సతీష్, తూ॥గో॥**

**జవాబు : ఇంగ్లీష్‌లో గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి వుండాలి. ఇంగ్లీష్ మెథడాలజీగా బిఇడి కలిగి వుండాలి.**

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

“ఐక్యఉపాధ్యాయ” మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**“ఐక్యఉపాధ్యాయ”** యుటియఫ్ ఆఫీస్, 27–31–11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ. 520002 ఇ–మెయిల్:**ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.?

– సంపాదకవర్గం